

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శనివారం 19 ఏప్రిల్ 2025


## రైతుల సంక్షేమం కోసం ఆత్మ కమిటీ పనిచేయాలి
### : మంత్రి దామోదర్ రాజనర్సింహ



*రాయికోడ్, మేజర్ న్యూస్ :* మండల కేంద్రమైన రాయికోడ్ లో సాగులో రైతులు అధునాతన పద్ధతులు పాటించేలా ఆత్మ కమిటీలు ప్రోత్సహించాలి. నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న. అంచలంచలుగా అన్ని సమస్యలు పరిష్కారం. వట్పల్లిలో 15 కోట్లతో ఏరియా ఆసుపత్రి. అల్లాపూర్, సింగీతంలలో రూ.ఐదు కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ.పాల్గోన్నారు . ఆత్మ కమిటీలు రైతు సంక్షేమం కోసం పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం నాడు రాయికోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం కారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథి హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. మునిపల్లి, రాయికోడ్, వట్టిపల్లి మండలాలు కు సంబంధించిన రాయికోడ్ ఆత్మ కమిటీ నూతన చైర్మన్ గా మెట్పల్లి మండలానికి చెందిన నాలచెరు కచూర్ రావు, పాలకవర్గ సభ్యులు శుక్రవారం రైకోడ్ మార్కెట్ కమిటీ ఆవరణలో నీ ఆత్మ కమిటీ కార్యాలయం వద్ద లో ప్రమాణస్వీకారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. అందోల్ నియోజకవర్గంలోని వెనుకబడిన ప్రాంతాలైన రాయికోడ్, వట్పల్లి, మునిపల్లి మండలాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత అభివృద్ధి చెందాలంటే రోడ్డు రవాణా సౌకర్యాలు మెరుగుపడాలని అందుకోసం ప్రత్యేక శ్రద్ధతో నియోజకవర్గ పరిధిలోని రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు నూతన రోడ్ల ఏర్పాటుకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య సౌకర్యాలు మెరుగు కోసం వట్పల్లిలో రూ 15 కోట్లతో ఏరియా ఆసుపత్రి నిర్మాణం అల్లాపూర్ సింగీతం గ్రామాలలో నూతనంగా ఒక్కొక్కటి ఐదు కోట్ల తో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పడలు చురుగ్గా సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. 4.50 కోట్ల తో చేపట్టిన కప్పాడు, రాయికోడు, 4.4 కిలోమీటర్ల మేర బి టి రోడ్డు మరమ్మత్తు పనులు చురుగ్గా సాగుతున్నాయని,


మిగతా 8లో


## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

◆ సెంటర్ నిర్వాహకులను ఆదేశించిన అదనపు కలెక్టర్ నగేష్




మిగతా 4లో


## రాయికోడ్ లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాయికోడ్ మేజర్ న్యూస్.... రాయి కోడ్ మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా జొన్నలు రవి సీజన్లో సాగు చేస్తారని జొన్నలకు ప్రభుత్వం మద్దతు ధర అందించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు రూ.3371 కి కొనుగోలు కేంద్రాలలో జొన్నలను కొనుగోలు చేయునట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంత రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో తమ జొన్నలను విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నాలాచెరు కచూర్ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ఆర్డీవో రామిరెడ్డి , ఎ డి ఎ సత్యనారాయణ, ఎంపీడీవో షరీఫ్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.



## భూ వివాదాలు సత్వర పరిష్కారాలు

◆ భూభారత్ చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగం : మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు






మిగతా 8లో


## ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు
### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 5లో

# ఎడ్యుకేషన్ హబ్ లో తొలగిన త్రాగునీటి సమస్య :మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చొరవతో పరిష్కారం

## - ప్రభుత్వ నిధులతో రెండు బోర్ల తవ్వకం - పుష్కలంగా నీరు పడటం పట్ల విద్యార్థుల హర్షం



గజ్వేల్ మేజర్ న్యూస్: ఎడ్యుకేషన్ హబ్ లో గత కొన్ని నెలలుగా నెలకొన్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గత రెండేళ్లుగా ఎడ్యుకేషన్ హబ్ లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన బాలికల విద్యాసౌదంలో వివిధ కళాశాలలు, వసతి గృహాలు కొనసాగుతుండగా, నీటి సమస్య తీవ్ర రూపం దాల్చగా స్పందించే వారు కరువయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఎడ్యుకేషన్ హబ్ యాజమాన్యం తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను మూడు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన శుక్రవారం బాలికల ఎడ్యుకేషన్ హబ్ ప్రాంతంలో రెండు బోర్లు వేయించారు. ఈ క్రమంలో బోర్ల నుండి పుష్కలంగా నీరు రావడంతో విద్యార్థులు, ఎడ్యుకేషన్ హబ్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహారెడ్డి, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, సుఖేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, శివారెడ్డి, జహీర్, అస్గర్, జంగం రమేష్ గౌడ్, నేత నాగరాజు, దప్పు గణేష్, చెప్యాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వడగండ్ల వానతో దెబ్బతిన్న గ్రామాల్లో పర్యటించి పంటలను పరిశీలించిన :మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్



చిన్నశంకరంపేట మేజర్ న్యూస్ : గురువారం సాయంత్రం చిన్నశంకరంపేట మండల్ పరిధి లో ని వివిధ గ్రామాల్లో కురిసిన వడగండ్ల వానతో దెబ్బతిన్న వరి పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ తమ సిబ్బందితో పరిశీలించారు ఇందులో భాగంగా మండలంలోని శాలిపేట మిర్జాపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు మండలంలో 120 మంది రైతులకు చెందిన 70 ఎకరాల్లో వడగండ్ల వానతో వరి పంట దెబ్బతిందని తెలిపారు దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి ఉన్నత అధికారులకు నివేది క ఇస్తామన్నారు అవకాశ మున్నంత వరకు రైతులకుమేలు చేకూరేలా శాయ శక్తుల కృషి చేస్తామని అన్నారు ఆయన వెంట ఏఈఓ శేఖర్ తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

## : బీఆర్ఎస్వీ డివిజన్ నాయకులు చింటూ నరేష్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉ పాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలాగా చూడాలని బీఆర్ఎస్వి డివిజన్ నాయకులు చింటూ నరేష్ కోరారు అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోడానికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం నిరుద్యోగులు తీవ్రంగా రోజుల తరబడి ఇబ్బం దులు పడుతూ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఇప్పటికే లక్షలా ది మంది దరఖాస్తు చేసుకోగా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉ న్నారని తెలిపారు, దీన్ని బట్టి చూస్తే మీరు ఉద్యోగ సమస్య ఉద్యోగ ఉపాధి అవకాశం లేని వారు ఎంత ఉన్నారో అర్థమవుతుందన్నారు నీరు ద్యోగులకు దాదాపు పది రోజులైనా గానీ ధ్రువీకరణ పత్రం రావడం లేదని ఇదేమిటని తాసిల్దార్ కార్యాలయంలో అడిగితే నెట్వర్క్ ఇబ్బంది ఉందని సమయం పడుతుందని చెప్పడంతో దరఖాస్తు చేసుకోవాలన్నా నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందన్నారు కొన్ని బ్యాంకులకే ఈ పథకం అనుసంధానం ఉన్న నేపథ్యంలో కొత్తగా బ్యాంకులు అకౌంట్లు తీసుకోవడానికి సమయం పడుతుందని దరఖాస్తు స్వీకరణకు ఈనెల 14 వరకు చివరి తేదీ ఉండడంతో నిరుద్యోగులు తాసిల్దార్ కార్యాలయాల వద్ద బ్యాంకుల వద్ద ధ్రువీకరణ పత్రాల కోసం పడిగాపులు కాస్తున్నారని తరచు సర్వర్ డౌన్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు వారసగా నేటి నుంచి మూడు రోజులు పాటు బ్యాంకు సెలవల దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యను అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఇంకో వారం రోజులపాటు దరఖాస్తు తేదీనే పొడిగించాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ రేణుక ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 15,000 రూపాయల చెక్కును శుక్రవారం లబ్దిదారులకు అందజేసిన నా,ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి పిఏసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# వాక్ఫ్ ఆస్తులు, పరిరక్షణ కోసం ఉద్యమిస్తాం

## : మైనార్టీ నాయకులు అర్ఫాత్



అందోల్ మేజర్ న్యూస్: వాక్ఫ్ ఆస్తులు, పరిరక్షణ కోసం ఎంతవరకైనా ఉ ద్యమిస్తామని జోగిపేట పట్టణ మైనారిటీ నాయకుడు అర్ఫత్ మోయిసుద్దీన్ అన్నారు . ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ్బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం జోగిపేట పట్టణంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. ముస్లిం యువకులు, వృద్ధులు, చిన్నారులు చేతులకు నల్ల బ్యాడ్జీలను ధరించి వందల సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అక్కడి నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. ప్లకార్డులు పట్టుకొని బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు రెండు కీలకతీర్పులు వెలువరించినప్పటికీ, ఐదు సంవత్సరాల పరిమితి, లిమిటేషన్ యాక్టివ్ వంటి అంశాలపై స్పష్టత అవసరం ఉందన్నారు. చట్టపరమైన పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం ఈ చట్టాన్ని వెనక్కి తీసుకున్నేంతవరకు ప్రజా ఉద్యమాలు నిరసనలు మరింత స శక్తివంతంగా కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. ర్యాలీ సందర్భంగా జోగిపేట సీఐ అనీల్కుమార్, ఎస్ఐ పాండు, సంగారెడ్డి నుంచి ఏఆర్ ప్రత్యేక ఫోర్స్తో బందోబస్తును నిర్వహించారు. శుక్రవారం గుడ్ఫ్రైడే కావడంతో ర్యాలీకి పోలీసుశాఖ అనుమతిని నిరాకరించినా ప్రత్యేకంగా అనుమతిని తీసుకొని ర్యాలీని నిర్వహించారు. ముస్లిం సోదరులంతా వందల సంఖ్యలో పోలీసు స్టేషన్కు చేరుకున్నారు. సీఐ, ఎస్ఐలు స్టేషన్కు చేరుకొని ముస్లిం సోదరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఖలీద్, అలీషా, మాబుబ్, నజీర్, చోటు ఖాన్, సోహెల్, జీషన్, అత్తర్, అక్రమ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరామ మల్లికార్జున స్వామి

## మరకత లింగం ఆలయ ప్రథమ వార్షికోత్సవం



సంగారెడ్డి మేజర్ న్యూస్..... హైదరాబాద్, నగరంలోని నాగోల్లో ఉన్న శ్రీ జగద్గురు పంచాచార్య వీరశైవ ధార్మిక భవన నిర్మాణానికి భూమి పూజ మరియు శ్రీ భ్రమరామ మల్లికార్జున స్వామి మరకత లింగం ఆలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం గౌరవ సలహాదారు అనిమిశెట్టి జయప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, "శ్రీశైల జగద్గురుల ఆశీస్సులతో తెలంగాణలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి మరకత శివాలయాన్ని కొలుస్తున్నాం. ఇది భక్తులకు ఆధ్యాత్మికంగా స్ఫూర్తినిచ్చే క్షేత్రంగా ఎదుగుతుంది" అన్నారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, ప్రగతిశీల వీరశైవ సేవా సమాజం అధ్యక్షులు చింది బద్రినాథ్, ఎడ్ల బజార్ సమాజం అధ్యక్షులు గందిగరాజు, మీడియా ఇంచార్జి నవీన్ రామోజీ తదితరులు పాల్గొన్నారు. భక్తుల పెద్ద ఎత్తున హాజరు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# నేడు కళ్యాణ లక్ష్మి, షాదీవుబారక్ చెక్కుల పంపిణీ

## : కొండాపూర్ తాసిల్దార్ అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్: కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు కొండాపూర్ మండలానికి సంబంధించి 54 చెక్కులు రావడం జరిగిందని కొండాపూర్ తాసిల్దార్ బి. అశోక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులు ఈరోజు ఉదయం 10 గంటలకు పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో ఉన్న పి ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని కావున లబ్ధిదారులు అందరూ వచ్చి చెక్కులు తీసుకోవాలని కోరారు.

# రోడ్లపై అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే తగు చర్యలు : డిఎస్.పి ప్రసన్నకుమార్

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలో గత కొన్ని రోజులుగా ఘర్షణ వాతావరణం ఏర్పడింది రోడ్డుపై అనుమతి లేకుండా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో కొల్చారం గ్రామ యువజన సంఘాలు మేము కూడా చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఏర్పాటు కార్యక్రమాలు ప్రారంభించడం తో మండల అధికారులు ఈ విషయాన్ని పై అధికారులకు తెలపడంతో కొల్చారంకు స్పెషల్ పార్టీ బలగాలను పంపించి ఘర్షణ వాతావరణ సద్దుమణించారు కొల్చారం






గ్రామానికి చేరుకున్న డిఎస్పి ప్రసన్నకుమార్ సిఐ రామకృష్ణారెడ్డి ఎస్సై మహమ్మద్ గౌస్ సమావేశం ఏర్పాటు చేసి రోడ్లపై ఎటువంటి అనుమతులు లేకుండా విగ్రహ ఏర్పాట్లు చేయకూడదు అని తెలిపారు ఎవరైనా అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు ఏదైనా విగ్రహం ఏర్పాట్లు చేస్తే జిల్లా అధికారు ల నిర్ణయం మేరకు ఒక కమిటీ ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకొని విగ్రహాలు ఏర్పాటుకు పరిమిషన్ ఉంటేనే విగ్రహాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు ఏదైనా అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే వాటిని తొలగిస్తామని తెలియజేశారు.

# కొల్చారం లో ఉద్రిక్తత మోహరించిన పోలీసులు

**- మొద్దు నిద్రలో మండలాధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించని వైనం**

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోఉద్రిక్తత వాతావరణం అంబేద్కర్ జయంతి ముందు రోజు సోమవారం రాత్రికి రాత్రే వెలిసిన అంబేద్కర్ విగ్రహం పట్టించుకోని అధికారులు ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మెదక్ టు హైదరాబాద్ హైవే నుండి కొల్చారం గ్రామంలోకి వెళ్లే నడి రోడ్డు పైఅంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో కొల్చారంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది ఆదివారం ఉదయం అంబేద్కర్ విగ్రహాన్ని చూసిన గ్రామ యువకులు పంచాయతీ సెక్రటరీ ఫిర్యాదు చేశారు సెక్రటరీ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆదివారం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణకు నిరాకరించారు కొల్చారం యువకులు గ్రామ పెద్దలు విగ్రహానికి వేరే చో ట స్థలాన్ని కేటాయిస్తామని చెప్పినా వినకుండా హడావిడిగా విగ్రహ ఆవిష్కరణ జరుపుకున్నారు కొల్చారంలో గత కొన్ని సంవత్సరాల క్రితం కొల్చారం గ్రామస్తుడైన మల్లీనాత సూరి మహాకవి విగ్రహానికి ఇదే రోడ్లు ఏర్పాటు చేస్తామని చెప్పడంతో గ్రామ పెద్దలు అధికారులు రోడ్డు మధ్యలో విగ్రహాలు పెడితే గ్రామంలోకి వచ్చి వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలుగుతాయి యని చెప్పడంతో కొల్చారం పంచాయతీ కార్యాలయం పరిధిలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు కానీ కొన్ని రోజుల క్రితం రాత్రికి రాత్రి అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడంతో కొల్చారం యువజన సంఘా లు యువకులు పై అధికారులకు తెలిపిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అంబేద్కర్ జయంతి రోజు ఆదివారం గ్రామ సెక్రెటరీ అంజయ్యకు కొల్చారం ఊర్లోకి వెళ్లే రోడ్డుపై చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు గురించి వినతిపత్రం అందజేసి శివాజీ విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ నిర్వహించారు ఈ విషయాన్ని గమనించిన కొల్చారం మండల అధికారు లు రోడ్డుపై ఎటువంటి విగ్రహాలు ఏర్పాటు చేయకూడదని తెలిపారు రోడ్డుపై ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే ఏర్పాటు చేస్తామని రెండు రోజులు ఆగవలసిందిగా తెలియజేశారు అధికారులు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వారితో మాట్లాడగా అంబేద్కర్ విగ్రహం తొలగించే ప్రసక్తే లేదని





తెలిపారు ఈ విషయాన్ని తెలుసుకున్న కొల్చారం యువజన సంఘాలు శివాజీ విగ్రహం గురించి భూమి పూజ కు ఏర్పాటు చేసిన స్థలంలో శివాజీ విగ్రహ పనులు ప్రారంభించారు ఇది గమనించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వాళ్లు ఘర్షణకు దిగడంతో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఇరు వర్గాలకు నచ్చ చెప్పిన వినకుండా జై అంబేద్కర్ జై భీమ్ జై శివాజీ జై శివాజీ అంటూ నినాదాలు చేస్తూ ఒక్కసారిగా గందరగోళం పరిస్థితికి దారితీసాయి దీంతో స్పెషల్ పార్టీ బలగాలు వచ్చి ఇరు వర్గాలను అక్కడినుంచి పంపించేశారు శనివారం రోజున విగ్రహ ఏర్పాటు పై జిల్లాఅధికారులు సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకొని సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండలంలో నా,ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అధికార కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై మేము కూడా మీతో పాటు ప్రజలకు మంచి చేసే కొరకు అధికార కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తామని గురువారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సిద్దు పటేల్, మాజీ సర్పంచులు బసప్ప, ప్రకాష్, రాజు మరియు వీరి అనుచరులు కార్యకర్తలు సుమారు 100 మంది గులాబీ తీర్థం పుచ్చుకున్నారు వీరిని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు సెట్, మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సంతోష్ పటేల్, విశ్వనాథ్, మాజీ



సర్పంచ్లు కృష్ణ ముదిరాజ్, సాయిలు, నాయకులు మాణిక్ రెడ్డి, పవన్ పటేల్, సంజు పటేల్, సాయ గౌడ్, రమేష్ పటేల్, దత్తు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఎంపీడీవో సంగ్రామ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి రామ్ రెడ్డి పెట్ గ్రామాలలో శుక్రవారం సమీక్ష నిర్వహించిన ఎంపీడీవో సంగ్రామ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ నిజాంపేట్ ఎంపీడీవో సంగ్రామ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ బాచేపల్లి పంచాయతీ సెక్రెటరీ రమేష్ సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్ శ్రీకాంత్ ఎంపిటిసి కృష్ణ మాజీ సర్పంచ్ భూమేష్ శేఖలి రవి సాయిబాబు హనుమాన్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సీతారామచంద్రస్వామి పున ప్రతిష్ట మహోత్సవానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ఆహ్వానం



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు పెద్ద శంకరంపేట లో శ్రీ సీతారామచంద్రస్వామి పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావాలని కోరుతూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు రామాలయ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు ఆహ్వాన పత్రికను అందజేశారు.. శుక్రవారం ఉదయం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నివాసంలో రామలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరికనకరాజు ప్రత్యేకంగా పెద్ద శంకరంపేట లో నిర్వహిస్తున్న సీతారామచంద్రస్వామి పున ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరుకావాలని ఆయనను కోరడంతో పాటు శాలువాతో సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

# దేశంలో బిజెపి దుర్మార్గపు పాలన

**- వక్ఫ్ చట్టం రద్దయ్యే వరకు ఆందోళన - చట్టపరంగా న్యాయం కోసం పోరాటం**

**- తంజీముల్ మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్**




గజ్వేల్ మేదర్ న్యూస్ : దేశంలో బీజేపీ దుర్మార్గపు పాలన కొనసాగిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన వక్ఫ్ చట్టం రద్దు చేసే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని గజ్వేల్ తంజీముల్ మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జకియోద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు పట్టణంలో నూతన వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించి ప్రధాని మోడీకి కనువిప్పు కలిగించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న నూతన వక్ఫ్ చట్టంపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. దేశంలో ముస్లింల అస్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా ఫాసిస్టు బిజెపి సర్కార్ వక్ఫ్ బిల్లును రూపొందించగా, మోడీ ప్రభుత్వ హయాంలో తమ సామాజిక వర్గానికి రక్షణ కరువవడం, రోజురోజుకు మైనార్టీలపై దాడులు, అకృత్యాలు చోటు చేసుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచన మేరకు శాంతియుత పద్ధతుల్లో నిరసన తెలుపుతుండగా, అక్రమంగా కేంద్ర సర్కార్ తెచ్చిన నల్ల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్టేటస్ కో విధించగా, న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, దేశ అభివృద్ధిలో తమ భాగస్వామ్యం కూడా ఎంతో ఉన్నట్లు గుర్తు చేశారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదని, అయితే రాజకీయ లబ్ధి కోసం కులాలు, మతాల మధ్య బిజెపి చిచ్చు పెట్టడం తగదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మజీద్ కమిటీ చైర్మన్లు న్యాయవాది సాజిద్ బేగ్, యూసుఫొద్దీన్, మైనార్టీ నాయకులు సమీర్, వహీద్, సయ్యద్ వలి, అగ్గర్, అంజాద్, అజహర్, ఉమర్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిజాంపేటలో కరెంటు అంతరాయం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో రోడ్డు పక్కన ఉన్నటువంటి స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## ◆ సెంటర్ నిర్వాహకులను ఆదేశించిన అదనపు కలెక్టర్ నగేష్

రామాయపేట మేజర్ న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం నిజాంపేట మండలం వెంకటాపూర్ ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ ఐకెపి కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు తను సూచనలు చేస్తూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన



వెంటనే ఓపీఎంఎస్ లో వివరాలను నమోదు చేయాలన్నారు. తద్వారా రైతులకు సకాలంలో డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం



తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లో కేంద్రంలో ఉండరాదు అన్నారు.రైతులు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని రిజిస్టర్లో నమోదు చేస్తూ ప్రతిరోజు తేమశాతం నమోదు చేయాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు.నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయండి

## *నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి : అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్*

కొండాపూర్ మేజర్ న్యూస్:శుక్రవారం మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్) చంద్రశేఖర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి నివేదిక పంపాలని ఆదేశించారు నిబంధనల ప్రకారమే ఇండ్లు నిర్మించాలని ఇండ్ల నిర్మాణం మూడు సార్లు లబ్ధిదారునికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నరు. బేస్మెంట్ లెవెల్. రు ప్ లెవెల్. స్లాబు పూర్తయిన వెంటనే. లబ్ధిదారులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన లబ్ధిదారులు వెంటనే ఈ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్. గ్రామపంచాయతీ కార్యదర్శి. ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నేడే దళిత హక్కులు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంగా వంజర సంఘం కమ్యూనిటీ హాల్లో జరగబోయే ఏప్రిల్ మాసం మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా దళిత హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సును డి బిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందున, ఈ సదస్సుకు జిల్లాఎస్సీ కార్పొరేషన్ డిడి శశికళ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు . డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పీ శంకర్ హాజరవుతున్నారు కావున మండలంలో ఆయా గ్రామాలలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యు-వత సదస్సుకు సకాలంలో హాజరై సంక్షేమ పథకాలు హక్కులు పై అవగాహన చేసుకోవాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి బిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్,



ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మటబాబు, మేకల రమేష్, బ్యాగరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది పేదల పాలిట వరం

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన జుంజు రత్నయ్య తాజా మాజీ వార్డ్ మెంబర్ కి అనారోగ్య నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ని ఎమ్మెల్యే స్పెషల్ రిక్వెస్ట్ తో రెండు చెక్కులు ఒక లక్ష ఎనిమిది వేల రూపాయలు(108000-00) మంజూరు చేసినారు చెక్కులను జుంజు రత్నయ్య కి అందజేయడం జరిగిందిఎమ్మెల్యే కి పైతర బిఅర్ఎస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



# రుద్రారం లో కరంట్ షాక్ తో వ్యక్తి మృతి



చిన్న శంకరంపేట: మేజర్ న్యూస్ : ప్రమాదవశాత్తు కరెంటు షాక్ గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రుద్రారం లో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన క్యాసారం దాసు 30 ఇదే గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య వద్ద గొర్రెల కాపరిగా పనిచేస్తున్నారు గొర్రెలను మేపుకుంటూ చందంపేట గ్రామ శివారులోకి వెళ్ళాడు మంచినీళ్లు తాగుదామని దాసు ఓం బోరుబావి వద్దకు వెళ్లి స్టాటర్ డబ్బా ముట్టుకోగానే ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు మృతునికి భార్య నాగలక్ష్మి ఐదేళ్ల లోపు ముగ్గురు కుమారులు ఉన్నారు మృతుని భార్య శుక్రవారం చిన్న శంకరంపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై నారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు .

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామనికి చెందిన కొంగరి శేఖర్ రెడ్డి కుమార్తె యొక్క వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారికి శాలువ కప్పి సన్మానించిన శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజి రెడ్డి రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి దిలీప్ రెడ్డి, అఖిలేష్ రెడ్డి బంధుమిత్రులుతదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం బోరంచ గ్రామానికి చెందిన అడ్వకేట్ బోజీ రెడ్డి తమ్ముడు శేఖర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్ మాజీ సర్పంచ్ పరమేష్ మాజీ జడ్పీటిసి నాగేందర్, మాజీ సర్పంచ్లు పండరి, రాజశేఖర్ నర్సింలు, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ నాయకులు అంజి రెడ్డి, చింటూ నరేష్ తదితరులు పాల్గొన్నారు .

# బెతెల్ అగాపే చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే



ములుగు మేజర్ న్యూస్.....మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడాల గ్రామంలోని బేతేలు చర్చ్ లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ మహేందర్ మాట్లాడుతూ సర్వ మానవాళి రక్షణ కోసం ప్రభువైన ఏసుక్రీస్తు తన ప్రాణాలను త్రు-ణప్రాయంగా అర్పించిన మహనీయుడని కొనియాడారు.ప్రభువైన యేసు ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన ఈ దినాన్ని శుభ శుక్రవారం ఆరాధన దినంగా ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సందర్భంగా అనేక మంది క్రైస్తవ భక్తులు పాల్గొని యేసుక్రీస్తు మరణాన్ని ధ్యానించుకుని క్రీస్తు ప్రేమను,ఆయన త్యాగాన్ని, బలియాగాన్ని స్మరించుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా యేసు క్రీస్తు సిలువలో పలికిన 7 మాటలను అశోక్, లాజర్, సరిత , రాజు, ఏమన్యూయేల్, నర్సింలు, మేరీ లు ధ్యానించినట్లు బేతేల్ అగపే చర్చ్ సంఘ పెద్దలు లాజర్, ఏమన్యూయేల్, రాజు, నర్సింలు లు తదితర పెద్దలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు

# ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా భూభారతి అమలు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.భూభారతి పోర్టల్ అమలులో భాగంగా శుక్రవారం అల్లాదుర్గ మండలం చేవెళ్ల గ్రామంలో రైతు వేదికలో భూభారతి చట్టం -2025 అవగాహన కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ మల్లయ్య కాగ్రెస్ మండల ప్రెసిడెంట్ శేషా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు.భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి చేసే రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మె యింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సై తం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కో రారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం





జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో , రైతులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల జోలికి వస్తే చర్యలు తప్పవు : జిన్నారం తాసిల్దార్ బిక్షపతి

## -ఆక్రమణకు గురైన భూములను రక్షిస్తాం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని అత్యంత విలువైన భూముల్ని అమాంతం కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున చేస్తున్న కుట్రలకు స్థానికుల ఫిర్యాదులతో అసలు తతంగం బయటపడింది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వీస్ రోడ్డు సమీపంలో గల 36, 39 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. దీంతో కబ్జాదారులు ఒక ఎకరం పైగా ఉన్న భూమిని ఆక్రమించాలని పథకం రచించారు.20 కోట్ల రూపాయలు విలువచేసే భూములలో గుట్టు చప్పుడు కాకుండా రాత్రికి రాత్రే అక్రమంగా 80 ఫీట్ల మట్టి రోడ్డు ను నిర్మించారు.విలువైన భూమిని కాజేసేందుకు పెద్ద ఎత్తున స్కెచ్ వేశారు. ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు జరుగుతున్న తీరును గమనించిన స్థానికులు వెంటనే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.రంగంలోకి దిగిన తాసిల్దార్ బిక్షపతి కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. భూములు అన్యాక్రాంతం కాకుండా మున్సిపల్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కాగా ఇప్పటికే ఈ భూములు పార్క్ ఏర్పాటుకు కేటాయించినట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హెచ్చరించారు. కాగా గత కొన్ని రోజులుగా ఈ భూముల్లో ఆక్రమణలు జరుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని వాపోయారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న : ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన జహీరాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో శుక్రవారం పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సమావేశంలో సంక్షేమం అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు తప్పవని అభివృద్ధి కార్యక్రమాల ప్రకారం వేగం పెంచాలని జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు తప్పనిసరిగా పాల్గొనాలని నాయకులకు డిసనిర్దేశం చేశారు ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షిన సాజన్ ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ మంత్రులు దామోదర్ రాజనర్సింహా ప్రభుత్వ సలహాదారులు సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డి షబ్బీర్ హాలీ సహచర ఎమ్మెల్యేలు కంటెస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



# పేట సి.ఎస్.ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలోని సి.ఎస్.ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం క్రైస్తవ సోదరులు వేడుకలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ చర్చి ప్రతి బెటర్ ఇన్చార్జి రేవ ఎస్ దేవవరం... పాస్టరేట్ సెక్రటరీ చార్లెస్ వాకర్.. అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలి ఎమ్మెల్యే

**- మెదక్ మండలం రాజిపల్లిలికొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు మెదక్ మండలం రాజిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా శాసనసభ్యులుకొనుగోలు కేంద్రాల వసతుల పై ఆరా తీశారు. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కాంటాలు, తేమ యంత్రాలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు ఉన్నాయా లేవా అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆరా తీశారు. అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.

# శ్రీ సిద్దేశ్వర స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల కేంద్ర పరిధిలోని ప్రసిద్ధి చెందిన దేవాలయం శ్రీ సిద్దేశ్వర స్వామి వారి జాతర మహోత్సవ వేడుకల్లో శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మరియు గ్రామ పెద్దలు వారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ దామనాదన్న మాజీ జెడ్పిటిసి సర్దార్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ పల్లవి పరశురాం కుర్తే శ్రీనివాస్ రెడ్డి, బాబు రావు మరియు కంగ్టి గ్రామ పెద్దలు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాసిరకం సివరేజీ నాలా నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ మీద కఠిన చర్యలు తీసుకోవాలి : సి.ఆర్. స్వరూపారాణి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః జలమండలినుంచి సివరేజీ నాలా నిర్మాణ పనుల టెండర్‌ను దక్కించుకుని, నాసిరకంగా నిర్మాణ పనులు చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్‌మీద కఠిన చర్యలు తీసుకోవడమేగాక, సంబంధ్రిత కాం ట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో ఉంచాలని, నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న జల మండలి ఉన్నతాధికారులమీదకూడ న్యాయ విచారణ జరపాలని ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.ఆర్. స్వరూపారాణి మాట్లాడుతూ బేగంపేట్‌లోని ప్రకాష్‌నగర్‌నుంచి కూకట్‌పల్లివరకు నిర్మించే మురికినీటి నాలా నిర్మాణ పనులను సంబంధిత కాంట్రాక్టర్ తూతూమంత్రంగా కేవలం 30శాతం మేరకు నిర్మించి,100శాతం మేరకు నిర్మాణ పనులు చేపట్టినట్లు, ఏకంగా బిల్లులనుకూడ తయారుచేసి,జలమండలి ఉన్నతాధికారులకు సమర్పించి, అందుకు జలమండలి ఉన్నతాధికారులుసైతం టెండర్ బిల్లును చెల్లించేందుకు సిద్ధం కావడంలో పెద్ద మొత్తంలో కుంభకోణం దాగి ఉందని, ఈ కుంభకోణాన్ని వెలికితీయవల్సిన బాధ్యత జలమండలి విజిలెన్స్ అధికారులమీద ఉందని ఆమె చెప్పారు. సుమారు రెండున్నర కోట్లమేరకు సివరేజీ నాలా నిర్మాణంలో కుంభకోణం జరిగిందని, ఈ కుంభకోణాన్ని ఛేధించవల్సిన పూర్తి బాధ్యత జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌మీదే ఉందని,తూతూ మంత్రంగా చేపట్టిన నాలా నిర్మాణ పనుల బిల్లును సంబంధిత కాంట్రాక్టర్‌కు చెల్లించకుండా ఆర్థిక శాఖకూడ చెల్లింపును నిలిపివేయాలని ఆమె కోరారు. మురికినీటి నాలా,చెక్ డ్యామ్,కాఫర్ డ్యామ్ నిర్మాణంవల్ల స్థానిక ప్రజల అవసరాలు తీరిపోతాయని ఎంతో సంతోషపడ్డ ప్రజలకు చివరికి నిరాశే మిగిలిపోయిందని,ఈ నాలా నిర్మాణంలో పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయినా,జల మండలి ఉన్నతాధికారులు,విజిలెన్స్ అధికారులు,క్వాలిటీసెల్ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహారించడం ఎంతో సిగ్గుచేటు విషయమని ఆమె ఏద్దేవా చేశారు. జలమండలి బయటపడింది ఈ ఒక్క సంఘటన అయినా,గతంలో ఏంతమేరకు స్కామ్‌లు చోటుచేసుకున్నాయో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చని,జల మండలి నిధులను కొల్లగొట్టేందుకు సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్లతోపాటు క్వాలిటీ సెల్,విజిలెన్స్ అధికారులుకూడ చూసిచూడనట్లుగా వ్యవహారించడంవల్లనే, ఈ స్కామ్‌కు తగిన అవకాశం కలిగిందని ఆమె ఆరోపించారు. ఈ కుంభకోణం వెనుక ఏవరెవరి హస్తం ఉందో,వారి పాత్రను బట్టబయలు చేయవల్సిన బాధ్యత జలమండలి ఉన్నతాధికారులదేనని ఆమె ఆరోపించారు. జలమండలిలోనే కిందిస్థాయ అధికారి విధులు నిర్వహిస్తూనే,తన బంధువుల పేరిటనే సివరేజీ నాలా నిర్మాణ పనుల టెండర్‌ను దక్కించుకున్నాడంటే,అతనికి జలమండలి బోర్డులో ఏంతమేరకు అధికారుల అండదండలు ఉన్నాయో అర్థం అవుతుందని,సంబంధిత కాంట్రాక్టర్‌కు సహకరించిన అధికారులమీదకూడ కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**★ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ నిలిపివేత**



యాప్రాల్ (జవహర్ నగర్), మేజర్‌న్యూస్ః 11 కేవి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా శనివారం యాప్రాల్, కందిగూడ ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు యాప్రాల్ ఉపకేంద్రం ఏఈ ఆర్ లక్ష్మిబాయి తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి స్వర్ణాంధ్ర హౌసింగ్ ఫేస్ 1, ప్రకృతిక్ విహర్, జికే జెనిత్ అపార్ట్‌మెంట్, మేఘాద్రి హైట్స్, కిందిబస్తి, రిజిస్ట్రేషన్ కాలని, బైసన్ ఎంక్లేవ్, ధార ఎంక్లేవ్, జీకే విల్లాస్, 9.30 నుంచి 10 గంటల వరకు రాఘవ కళ్యాణ్ ఎస్టేట్స్, రాజ రాజేశ్వరి గార్డెన్స్, ఆకాష్ ఎంక్లేవ్, చిన్న కందిగూడ, కళ్యాణ్‌పూరి, 10 గంటల నుంచి 10. 30 గంటల వరకు అనిత ఎంక్లేవ్, జేజే నగర్, ఎస్వీ నగర్, గోదావరి గార్డెన్స్, గోవర్ధనపురి గార్డెన్స్, సాయికృప కాలనీ, సైల్వాన్ గ్రీన్స్, హెచ్‌పి పెట్రోల్ పంప్, రాయల్ గార్డెన్స్, సూర్య నగర్, మని ఎంక్లెవ్, ప్రతిమ ఎంక్లేవ్, భాను ఎస్టేట్స్, పటేల్ గోల్ఫ్ లింక్స్, ఈలైట్ కాలనీ, సూర్య అవెన్యూ, 11 గంటల నుంచి 11.30 గంటల వరకు శైలీ గార్డెన్స్, సిబిఆర్ క్రిష్ణవేణి ఎస్టేట్స్, మారు ఎంక్లేవ్స్ జుపల్లి హిల్స్ సాయి క్రి ష్ణ ఎంక్లేవ్ ఫేస్ 1,2, 3 తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునట్లు ఏఈ పేర్కొన్నారు. వినియోగదారులు గ మనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.



ఎర్రగడ్డ.. డివిజన్ గొల్ల కురుమ యాదవ్ సంఘం కమిటీ సభ్యులు వేల్పుల యాదగిరి యాదవ్ జన్మదినం సంబురాల్లో భాగంగా కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌ను తన నివాసంలో యాదగిరి యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మేరకు నవీన్ యాదవ్ ఆయనను శాలువాతో సత్కరించి స్వీట్ తినిపిస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన ఎస్సీ సెల్ అధ్యక్ష్యులు చంద్ర శేఖర్, కే.లాలు ప్రసాద్ యాదవ్, ఆకాష్ , సయ్యద్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మ దహనం - బిజే వైఎం నేతల నిరసన



సోమాజిగూడ/మేజర్ న్యూస్:కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటన ను ను నిరసిస్తూ , కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్ పై భాజపా యువ మోర్చా హైదారాబాద్ సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఖైరతాబాద్ చౌరస్తాలో అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బి. జే . వై .ఎం నాయకులు అరుణ్ కుమార్, అవినాష్, ఫణి కుమార్, చక్రి, దండుగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో అంజన్ కుమార్ యాదవ్ పై ఫిర్యాదు చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు."కిషన్ రెడ్డి ప్రజల అభిమానం పొందిన నేత అని ఆయనపై చేసిన అసభ్య వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని అన్నారు. ఇటువంటి మాటలు మాట్లాడిన వ్యక్తి కి తగిన శిక్ష పడాలని పోలీసుల పిర్యాదు లో డిమాండ్ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో భారీగా బి. జే . వై .ఎం నేతలు భారీగా హాజరై, అంజన్ కుమార్ యాదవ్ కి వ్యతిరేకంగా నినాదాలు చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు.

## తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్‌పర్సన్‌గా డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన చైర్‌పర్సన్‌గా డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ గురువారం ఉదయం కమీషన్ కార్యాలయంలోగల తన ఛాంబర్‌లో కమీషన్ నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా జ్యూడిషియల్ సభ్యులుగా శివాది ప్రవీణ,నాన్ జ్యూడిషియల్ సభ్యులుగా డా. బి. కిశోర్‌లు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమీషన్ నూతన చైర్‌పర్సన్ షమీమ్ అఖ్తర్ ఆధ్వర్యంలో నూతన కోర్ట్‌ను నిర్వహించి,మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి 300 మేరకు పాత కేసులను ప్రత్యేకంగా పరిశీలించారు. పెండింగ్‌లోనున్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా మానవ హక్కులను కాపాడేదిశగా చర్యలను తీసుకోవడం జరిగిందని కమీషన్ చైర్‌పర్సన్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమీషన్ చైర్‌పర్సన్ డా. జస్టీస్ షమీమ్ అఖ్తర్ మీడియాతో మాట్లాడుతూ కమీషన్ సభ్యులతోకల్సి నేడు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని,తాము వెంటనే కేసులపై తగిన విచారణను ప్రారంభించామన్నారు. మానవ హక్కుల పరిరక్షణ చట్టం,1993లో పేర్కొనబడిన లక్ష్యాలను సాధించడానికి కమీషన్ పటిష్టంగా కృషి చేస్తుందన్నారు.

## 'మెగాసిటీ' డా.బీఆర్ అంబేద్కర్ ఎక్స్‌లెన్సీ అవార్డ్సు ప్రదానం...



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః మెగాసిటీ నవ కళావేదిక, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని డా.బీఆర్ అంబేద్కర్ ఎక్సెలెన్సీ అవార్డ్సు2025-ప్రదానం చేసారు. ఈ వేడుక రవీంద్రభారతిలో జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మెన్ డా.జీ.చిన్నారెడ్డి, ప్రభుత్వ విప్ డా.జే.రామచంద్రునాయక్, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ అతిథులుగా హాజరయ్యారు. డా.సీహెచ్.రఘురామారావు, డా.టి.ఆనందమూర్తి,రాపోలు భాస్కర్‌నేత, కంజర్ల ఈశ్వర్ చారి పాల్గొన్నారు. అంకెనపల్లి మల్లికార్జునరావు(వ్యవస్థాపక అధ్యక్షులు), ఆర్గనైజింగ్ సెక్రటరీలు రాఘవ, సాయినాథ్, ఆర్.సాయికుమార్‌లు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. కళ్యాణ్ కోటంరాజు,ప్రవీణ,నర్మదలచే సంగీత విభావరి నిర్వహించారు. వ్యాఖ్యాన శిరోమణి రమణాచారి యాంకరింగ్ నిర్వహించారు. 33మంది ప్రతిభావంతులకు అవార్డులను ప్రదానం చేసారు. డా.జీ.రవిబాబు, ఏ.వేణు, బి.నర్సింహ్మా,జగన్‌ఏ, ఎం.రమాదేవి, ఎల్.సత్యనారాయణ, డా.రీనా మాథ్యూ,గుర్రం లావణ సీహెచ్.రమ్యక్రిష్ణ, డా.గంగుల లావణ్య కౌశిల్,ప్రొ.ఉమా ఎన్.దుల్వేర్, డా.ఎం.నీలిమ -తదితరులు అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు.

# కళావైభవం...!




రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః జై జవాన్ జై కిసాన్ జైకళాకర్(వ్యవస్థాపక అధ్యక్షులు కే.వెంకట రమణారావు) -సంస్థ వరల్డ్ హెల్త్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు.టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సు ప్రదానం చేసారు.డా.సముద్రాల వేణుగోపాలాచారి,చకిలం సుధాకర్,తుమ్మలపల్లి రామసత్యనారాయణ ,పి.కళ్యాణి,వి.సంజయ్‌కుమార్,డా.వేదాంతం డి.చక్రవర్తి, ఏ.మమత-అతిథులుగా హాజరయ్యారు. అనిత కిరణ్, వి.శ్రీనివాస్,శ్వేత గోవిందరాజులు, ఎం.సాయిలక్ష్మి, కొండపల్లి నవ్యలు పాల్గొన్నారు. నృత్యగురువులు-అనుష, వి.దశరథ్, డింపుల్,ఎన్.ఛాయాచంద్రిక,వై.మీనాక్షి, ,కావూరి నాగజ్యోతి పాల్గొన్నారు.బాలల నృత్యాలు అలరించాయి

# బీసీల మహాధర్నా!



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃతెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద గల ధర్నాచౌక్‌లో బీసీల మహాధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని,9వ షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్‌తో ఈ ధర్నా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని మేకపోతుల కోరారు.దేశవ్యాప్త జనాభాలెక్కల్లో సమగ్ర కులగణన నిర్వహించాలని కోరారు. బీసీలకు ప్రత్యేక కేంద్ర మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ధర్నాలో బీసీ నేత హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్య, బీఆర్ఎస్‌నేత , మధుసూదనాచారిలు ఈ ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. పలు కులసంఘాల నేతలు,బీసీ మేధావి ఆళ్ళరామకృష్ణ ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# మానవాళి చేసిన పాపాలకు యేసు ప్రభు తన ప్రాణాలను శిలువపై ఉంచిన డే గుడ్ ఫ్రైడే : టీజీఐఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి.




కొండాపూర్ మేజర్ న్యూస్: మానవాళి చేసిన పాపాలకు యేసు ప్రభు తన ప్రాణాలను శిలువపై ఉంచిన డే గుడ్ ఫ్రైడే ఆరాధనల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి అన్నారు .శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా కొండాపూర్ మండల పరిధిలోని గంగారం సిల్వగుట్ట పై నిర్వహించిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో టీజీ ఐ ఐ సి చైర్మన్ క్రిస్టియన్ లతో కలిసి నిర్మలారెడ్డి పాల్గొని ప్రత్యేక ఆరాధన చేసి లోక రక్షకుడు సందేశాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుభ శుక్రవారం కు ఒక ప్రత్యేకత ఉందని, యేసు ప్రభు శిలువ పై తన ప్రాణాలను పణంగా పెట్టారన్నారు. ప్రేమ ఆప్యాయతలను అందరికీ పంచాలని సమాజానికి హితబోధ చేసిన జీసస్ మానవాళికి అందజేసిన సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి ఛైర్మెన్ వై.ప్రభు, కాంగ్రెస్ నాయకులు నర్సింహా రెడ్డి, నర్సింలు, రవి, కిషన్ నాయక్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ అధ్యాపకునికి ( ఆత్మ కమిటీ) అధ్యక్ష పదవి

వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్పల్లి మండలంలోని మేడికుంద గ్రామం, వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగిన కచూర్ రావు, అల్లాదుర్గ్ఉన్నత పాఠశాల ,జోగిపేట కాలేజీలో చదివి ,అధ్యాపక వృత్తిలో ఎనలేని సేవ చేసి ,పదవి విరమణ పొంది ఉన్నారు. గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి రాజకీయాల్లో పాల్గొంటున్నారు .శేష జీవితాన్ని తన గ్రామ అభివృద్ధికి, ప్రజల అభివృద్ధికి అంకితం చేయాలనే తపన. అతని అనుభవాన్ని గుర్తించి ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాయికోడు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్గా నియమించి నా రు. వట్టిపల్లి మండలంలోని ఎన్ బుక్కమ్మ బిజిలి పూర్, ఏ తుల్జమ్మ నాగులపల్లి, ఎం మరోని భాయి అంబుజ బొగుడ, విఠల్ నాయక్ లక్యానాయక్ తండ, పి గోపి నాయక్ దుద్యాల , ఎస్ నర్సింలు ఉ సిరిక పల్లి ,పి సాయి బాబా మరి వెల్లి ,ఎన్ వీరారెడ్డి పల్వట్ల, వీరందరినీ డైరెక్టర్లు గా నియమించినారు .అధ్యక్షులు,కచూర్ రావు మాట్లాడుతూ! నేను ,నాతో ఎన్నికైన 23 మంది డైరెక్టర్లము అందరము కలిసి, డివిజన్ పరిధిలోని వట్పల్లి, రాయికోడ్ ,మునుపల్లి, మండలములలోని రైతులకు ,ప్రజలకు అందుబాటులో ఉండి, సేవలు అందిస్తామన్నారు .మా మీద నమ్మకంతో, మమ్ములను నియమించి నందుకు ( మంత్రి దామోదర్ రాజనర్సింహ ) గారికి కృతజ్ఞతలు . ఇట్టి సమావేశంలో వివిధ మండలాల నాయకులు ,కార్యకర్తలు ,ప్రభుత్వ అధికారులు సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.



# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ




సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ భగవంతుడు తర్వాత భగవంతుడి అంతటి వాడు అని ఆయన అన్నారు. శ్రీ రాముడు, అల్లా, ఏసు ప్రభువు తర్వాత ఈ దేశ ప్రజలకు అంబేద్కర్, జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ కూడా భగవంతులే అని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు మనం స్వేచ్ఛ గా జీవిస్తున్నాం అంటే, ఇలాంటి చట్టాలు తీసుకువచ్చిన అంబేద్కర్ మహనీయుడు. అంబేద్కర్ భగవంతుడా అని అమిత్ షా అన్నారు. అవును అంబేద్కర్ భగవంతుడు తర్వాత భగవంతుడి అంతటివాడు.సంగారెడ్డి నుండి మొదలుకొని ఢిల్లీ వరకు దేశ ప్రజలందరూ క్షేమంగా ఉన్నారంటే ఆనాడు చేసిన చట్టాలు కారణం. దేశ ప్రజలందరూ సమానత్వం సాధించాలని, స్వాతంత్ర్యంగా, స్వేచ్ఛగా, ఆర్థిక సమానత్వం ఉండాలని ఆనాడు జవహర్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో చట్టాలు చేశారు. ఈ రోజు ఆర్థిక స్వేచ్ఛ, భద్రత, స్వతంత్రంగా, స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే బిఅర్ అంబేద్కర్ చేసిన రాజ్యాంగమే కారణం. ఈ రోజు ప్రధాన మంత్రిగా మోడీ ఉన్నా, హెూం మంత్రిగా అమిత్ షా ఉన్నా దానికి కారణం బిఅర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కే కారణం. పార్లమెంట్ లో అంబేద్కర్ ను అవమానించేలా అమిత్ షా వ్యవహరించినపుడు భేషరతుగా క్షమాపణ చెప్పాలని మా నాయకుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అయినా ఇంతవరకు బీజేపీ నాయకులు గాని, మోడీ, అమిత్ షాలు గాని ఇంతవరకు క్షమాపణ చెప్పలేదు. అంబేద్కర్ భగవంతుడా అని పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అవమానించాడు. అందుకు నిరసనగా రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త నిరసనలను చేపట్టింది. బీజేపీ నేతలకు సిగ్గులేదా, అంబేద్కర్ ను అవమానిస్తారా? క్షమాపణ చెప్పారా అమిత్ షా, మోడీలు క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పార్టీ వదలదు. త్వరలో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఏమి కోరుకుంటున్నారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ సహకారంతో అవన్నీ తీర్చే ప్రయత్నం చేస్తా. త్వరలో సంగారెడ్డి లో సీఎం సభ ఉంటుంది. సంగారెడ్డి ప్రజల అవసరాలు ఏంటి? ఏం అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి అనే దానిపై త్వరలో సంగారెడ్డి లో మీటింగ్ ఏర్పాటు చేస్తాను అని ఆయన అన్నారు.

# చలో వరంగల్ విజయవంతం చేయండి :ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే టిఆర్ఎస్ చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం తూప్రాన్ మండలంలోని వెంకటయ్య పల్లి చౌరస్తా లో గల దేవత ఫంక్షన్ హాల్ లో మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులతో టిఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవతోత్సవ సంబరాలు విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం తూప్రాన్ మున్సిపాలిటీలోని ఎస్సీ గార్డెన్స్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం చలో వరంగల్ పోస్టర్ను కార్యకర్తలు పార్టీ నాయకులు ప్రజల నడుమ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంతరం టిఆర్ఎస్ మండలం పార్టీ అధ్యక్షుడు బాబు రెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ మండలం నుండి అత్యధిక సంఖ్యలో వరంగల్ బహిరంగ సభకు తరలిరావాలని ఆయన పేర్కొన్నారు. ఈ మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వరంగల్ సభను విజయవంతం చేయాలని తెలిపారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ , మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, వెంకటరామిరెడ్డి, నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్, కృష్ణారెడ్డి, రమేష్, హైమద్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్డురాయి ఆధారశిల ప్రతిష్ట మహొత్సవం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : పోతిరెడ్డిపల్లి గ్రామంలో బొడ్డురాయి ఆధారశిల ప్రతిష్ట మహొత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో బ్రహ్మశ్రీ డా : మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో వేదొక్తంగా ప్రత్యేక పూజలతో బొడ్రాయి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి గ్రామ పెద్దలు ప్రముఖులు మహిళలు భక్తులు పాల్గొన్నారు. ప్రతిష్ట మహొత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

# సంగారెడ్డి సెంట్రల్ జైల్లో ఖైదీ గుండెపోటుతో మృతి




కంది సూర్య మేజర్ న్యూస్.....సంగారెడ్డి సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఓ ఖైదీ గుండెపోటుతో మృతి చెందాడు. జైలు సూపరింటెండెంట్ సంతోష్ రాయ్ తెలిపిన వివరాల ప్రకారం, మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన వీ. వెంకటేశ్వర్లు (39) అనే వ్యక్తి గంజాయి కేసులో నిందితుడిగా ఈ నెల 3న రిమాండ్‌కు వచ్చాడు.ఈ నెల 17వ తేదీ బుధవారం రాత్రి అతనికి అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో జైలు వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. కొంత మెరుగైన తర్వాత, తిరిగి అర్ధరాత్రి అతడు ఒక్కసారిగా కింద పడిపోయాడు. వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా, అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.పోస్టుమార్టం నివేదిక అనంతరం గుండెపోటే కారణమా లేదా వేరే కారణమా అన్నది స్పష్టమవుతుందని వైద్యులు తెలిపారు.

# స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

## గజ్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలోని దస్తావేజు లేఖరులు బంద్‌కు పిలుపునిచ్చిన అధ్యక్షుడు అమిద్

గజ్వేల్,మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న స్లాట్ బుకింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని గజ్వేల్ దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు అమిద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గజ్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలోని దస్తావేజు లేఖరులు శనివారం బంద్ నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ ప్రభుత్వం తీసుకున్న ఈనిర్ణయం వల్ల ఎంతోమంది దస్తావేజు లేఖరుల ఉపాధి కోల్పోతున్నామని కొంతమంది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం నిర్వహించే బంద్ ను విజయవంతం చేయాలని ప్రజలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మద్దతు పలకాలని కోరుతూ శుక్రవారం దస్తావేజు లేకదారుల సంఘం అధ్యక్షుడు అమిద్ ప్రకటనలో తెలియజేశారు.

# రైతుల సంక్షేమం కోసం ఆత్మ కమిటీ పనిచేయాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ

**( మొదటి పేజి తరువాయి )** త్వరలో పనులు పూర్తయి రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి అన్నారు. దీంతో పాటు నియోజకవర్గ పరిధిలోని వట్టిపల్లి మరవెల్లి, రాయికోడ్ తదితర ప్రాంతాలకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా సాగునీరు అందించేందుకు కోసం అంచనాలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆత్మ కమిటీ సభ్యులు రైతుల మనసు లో స్థానం పొందేలా రైతులకు అధునాతన పద్ధతులపై తరచూ శిక్షణలు కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రతినెల రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయడం కమిటీ సమావేశాలు నిర్వహించడం అన్ని మండలాలలో రైతులకు అధునాతన పద్ధతులపై అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా



మంత్రి కమిటీ సభ్యులకు చైర్మన్కు సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం కావస్తుందని 15 నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ య-ువకుల కోసం రాజీవ్ యువ వికాసం యొక్క పథకం చేపట్టిందన్నారు. ఈ పథకం కోసం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువకులు అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. గతంలో రేషన్ దుకాణాలలో వచ్చే బియ్యాన్ని ఎవరు తినేవారు కారని తిరిగి దళారులకు కానీ ఇప్పుడు సన్న బియ్యం కోసం క్యూ లైన్ లో నిలబడి ప్రజలు కొనుగోలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నాలాచెరు కచూర్ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ఆర్డీవో రామిరెడ్డి , ఎ డి ఎ సత్యనారాయణ, ఎంపీడీవో షరీఫ్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.



# భూ వివాదాలు సత్వర పరిష్కారాలు

## ◆ *భూభారత్ చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగం : మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు*

రామయంపేట మేజర్ న్యూస్ : భూ వివాదాలు సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు . శుక్రవారం రామాయంపేట రైతువేదికలో భూ భారతి చట్టం రెవెన్యూ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్ రజని, ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. భూ భారతి నూతన చట్టంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టాలను తీర్చే ప్రభుత్వంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై మాటను ఇచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు, ప్రజలకు ఉపయోగపడే నూతన భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చారని అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తదపరి భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. రైతులు వారి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే విధంగా పగడ్బందీగా ఈ చట్టాన్ని అమలు చేసేందుకు జిల్లాలో రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి పేదవాని ఆకలి తీర్చేందుకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక



విద్యను అందించి వారు ఉన్నత స్థానంలో స్థిరపడాలనే ఉద్దేశంతో రామాయంపేట పట్టణంలో 200 ఎకరాలలో పాఠశాలల నిర్మించి విద్యాభివృద్ధికి కృషి చేయనున్నట్లు చెప్పారు. భూ భారతి చట్టంపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టం మార్గదర్శకాలను రైతులు, ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు, ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూ భారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు.






ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన భూ హక్కులు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనేది తెలియజేసేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు ఇంతకు ముందు ధరణిలో ఎలాంటి హక్కులు ఉన్నాయి, ఇప్పుడు భూ భారతి చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనే అంశాల గురించి అడిగిన సందేహాలపై అవగాహన కల్పించారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా వచ్చిన భూ భారతి చట్టం గురించి ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. త్వరలోనే గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. ఈ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తాసిల్దార్ రజనీకుమారి కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు దేమే యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల స్వామి ఎనిశెట్టి సంతోష్ అల్లాడి వెంకటేశం ఎనిశెట్టి అశోక్ యాద నాగరాజ్ నాగులు డాకిస్వామి సిద్ధ రాములు సాగర్ వినయ్ సాగర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలి

## : బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్టి రమేష్



రామాయంపేట మేజర్ న్యూస్ : ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలని నిజాంపేట మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైతు జిట్టి రమేష్ అన్నారు. ఆయన ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంతో జీవించారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారన్నారనీ, రైతు బంధు లేక, సమయానికి పింఛన్లు ఇవ్వక అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వము చేసిన అభివృద్ధి పనులే నేడు కంటికి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన పథకాలు ఉచిత పథకాలు కాదని అవి ఉత్త పథకాలే అన్నారు. మండలంలోని కాకుండా రాష్ట్రంలో కూడా ఎక్కడ చూసినా వరి పంటలు ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వము పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అది మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని మళ్లీ ఒకసారి బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ప్రభుత్వంలోకి తీసుకురావడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ మంజూరు చేసిన పథకాలను పేరు మార్చుకుంటూ వారి పేరు పెట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వము మండలానికి ఏమి కొత్తగా కట్టించారో చూపెట్టాలని అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధిపై సంక్షేమంపై దృష్టి పెట్టాలని సూచించారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యుల ఆధ్వర్యంలో ఎస్ఐ కి సన్మానం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన బండి.రాజేష్, ను ఆరోగ్యమే మహాభాగ్యము టీం సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించి మెమొంటోస్ ను అందజేశారు. ఉండేందుకు ఆరోగ్యమేఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు జిపి స్వామి, జీడి తిరుపతి గౌడ్, సిద్ధరాంరెడ్డి, వినయ్ గౌడ్, శనగపల్లి తిరుపతి,బట్ట మహేష్,నాయిని వెంకటేశం,జీడి యాద గౌడ్, గుడ్ల శ్రీకాంత్,గరుగుల సుధాకర్,గెరిగంటి బాబు,జాల శ్రీకాంత్,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దుర్గ భవాని మాతను దర్శించుకున్న తాజా మాజీ జెడ్పిటిసి



కల్హేర్ మేజర్ న్యూస్ : మెదక్ జిల్లాలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ ఏడుపాయల దుర్గ భవాని మాతను శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు తీసుకుని కల్హేర్ మండల ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న కల్హేర్ తాజా మాజీ జెడ్పీటీసీ దంపతులు సునీత నరసింహ రెడ్డి అలాగే పాపన్నపేట మండల్ ఇసుపేట్ గ్రామానికి చెందిన రాజారెడ్డి మనవడి నామకరణం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగినందున అట్టి కార్యక్రమానికి హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కల్హేర్ తాజా మాజీ జెడ్పిటిసి దంపతులు సునీత నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట సంగారెడ్డి జిల్లా డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి వడ్డేపల్లి మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి ప్రతాప్ రెడ్డి భాస్కర్ రెడ్డి దీక్షిత్ రెడ్డి జిత్తు రెడ్డి నాయకులు బంధువు మిత్రులు తదితరులు పాల్గొన్నారు